# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శుక్రవారం | 3 | మార్చి | 2023 | పేజీలు : 6


## మోడీ ప్రధాని కావడం
# ప్రజల దురదృష్టం

- కార్పొరేట్ సంస్థలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదు
- అదానికి లబ్ధి చేకూర్చేందుకు వంట గ్యాస్ ధర పెంపు

: మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్, మార్చి 2 (మనం న్యూస్)፡ మోడీ ప్రధాని కావడం దేశ ప్రజల దురదృష్టమని, కార్పొరేట్ సంస్థలపై ఆయనకున్న ప్రేమ, ప్రజలపై లేదని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ విమర్శించారు. మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి కావడంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి పేద, మధ్య తరగతి ప్రజలపై ఊహించని భారాన్ని మోపిందన్నారు.

ప్రధాని మోడీ మిత్రుడు అదానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకే ఈ ధరల పెంపు ప్రక్రియ చేపట్టారని ఆరోపించారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ లో బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ కటౌట్లు, సిలిండర్లతో వంట వార్పుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర పాలనలో సిలిండర్ పై సంవత్సరానికి 100 రూపాయలు పెంచిన ఘనత కేవలం ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. బిజెపి అధికారంలోకి రాకముందు 8 సంవత్సరాల క్రితం కేవలం 400 రూపాయలు ఉన్న సిలిండర్ ధర ఇప్పుడు 1200 రూపాయలకు చేరుకుందన్నారు. స్వాతంత్ర్య భారత చరిత్రలో ఇంతగా ధరలు పెంచిన ప్రధాని ఎవరు లేరనీ, గడిచిన 8 సంవత్సరాలలో సిలిండర్ పై 800 రూపాయలు పెంచిన మహానుభావుడు ప్రధాని మోడీ అని ఎద్దేవా చేశారు. ధరల పెంపు పైన దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల బాధలను పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని కెసిఆర్ ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఆకలికేకలు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే, ప్రధాని మోడీ పెట్రోల్, గ్యాస్, పప్పులు, నిత్యావసర ధరలు పెంచి దేశ ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని దుయ్యబట్టారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే ఎనిమిది వందలకు తగ్గించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని గంగుల హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, సివిల్ సప్లయి కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి రామకష్ణారావు, జడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, నగర కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును
# సద్వినియోగం చేసుకోవాలి

: కరీంనగర్ మేయర్ సునీల్ రావు

- ప్రభుత్వ మహిళా కళాశాలలో శిబిరాన్ని ప్రారంభించిన మేయర్



కరీంనగర్, మార్చి 2 (మనం న్యూస్)፡ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చక్కటి చూపును అందించేందుకు ఏర్పాటు చేస్తోన్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్‌రావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజల్లో అంధత్వం రాకుండ చూసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. నగరపాలక సంస్థ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం 53 వ డివిజన్‌లోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో డివిజన్ ప్రజలతో పాటు కళాశాల విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు. అనంతరం పలువురు డివిజన్ ప్రజలకు, విద్యార్థినిలకు కంటి పరిక్షలు చేయించి, అవసరమున్న వారికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా సాగుతున్నాయన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన గొప్ప కార్యక్రమానికి రోజు రోజుకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నదని తెలిపారు. నగర వ్యాప్తంగా చాలా మంది ప్రజలు కంటి వెలుగు శిబిరాలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు నగర వ్యాప్తంగా 50 వేలకు పైగా కంటి వెలుగులో పరిక్షలు చేయించుకొని అవసరమైన వారు కళ్ళజోడును పొందినట్లు తెలిపారు. మొదటి విడతలో పరీక్షలు చేసుకున్న 15 వేల మందికి పైగా రీడింగ్ గ్లాసెస్, దాదాపు ఆరు వేల మందికి ప్రస్తుతం ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి శిబిరాల అనంతరం షెడ్యూల్ ప్రకారం చేయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో ఎక్కడా కూడ కంటి వెలుగు శిబిరాల ద్వారా ప్రజలకు కంటి పరిక్షలు చేసిన దాఖలాలు లేవని, కేవలం తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వానికే అది సాధ్యమైందని కొనియాడారు. కెసిఆర్ ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజల క్షేమం కోసమేనని, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలు సకల సౌకర్యాలతో ఆరోగ్యం గా జీవించాలన్నదే ఆయన సంకల్పమన్నారు. గొప్ప కార్యక్రమాలతో ప్రజల సంక్షేమాన్ని కోరుతున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కెసిఆర్ కు ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ స్వరూప రాణి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, డివిజన్ ప్రజలు, కళాశాల లెక్చరర్లు, విద్యార్ధినిలు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధర పెంపుపై
# బిఆర్ఎస్ నిరసన బూటకం

- ప్రజలపై ప్రేముంటే పెంపు నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలి

: టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి



సైదాపూర్, మార్చి 2 (మనం న్యూస్)፡ వంట గ్యాస్ ధరను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బిఆర్ఎస్ చేస్తోన్న నిరసనలు బూటకమని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమంపై కెసిఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్యాస్ పెంపు నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని సవాల్ విసిరారు. హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని సర్వాయిపేట గ్రామంలో పర్యటించిన రేవంత్ రెడ్డి సర్వాయి పాపన్న విగ్రహాన్ని సందర్శించిమిగతా 5లో..

# భావితరాలకు జ్ఞాన సంపదను అందించేది పుస్తకం మాత్రమే

**- తరతరాల చరిత్ర కీర్తింపబడుతుంది పుస్తకాల వల్లే**

**- కవులకు, కళాకారులకు పుట్టినిల్లు కరీంనగర్**

**: బిసి సంక్షేమం, పౌరసరఫరాలశాఖ మంత్రి కమలాకర్**




కరీంనగర్ బ్యూరో, మార్చి 2 (మనం న్యూస్): సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినప్పటికీ గూగుల్ వంటివి ఇప్పటికి పుస్తకాల ద్వారానే సమాచారాన్ని సేకరిస్తున్నాయని, ఎంతటి వారినైన ప్రభావితులను చేసి మహోన్నత వ్యక్తులుగా మార్చే శక్తి ఉన్న పుస్తకాలను భావితరాలకు జ్ఞాన సంపదగా అందించాలని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జ్యోతిభాపూలే పార్క్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాకాల యశోదారెడ్డి వేదికపై నిర్వహించిన పుస్తక మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జ్ఞానసంపదను భద్రపరిచి భావితరాలకు అందించే పుస్తకాలతో జ్ఞానాన్ని పెంపొందించుకోగలుగుతామని, ఒకపుస్తకాన్ని చదవడం ద్వారా జీవన విధానాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకోగలుగుతామన్నారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో తెలంగాణ సాహిత్య అకాడమి, జిల్లా పాలనయంత్రాంగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పుస్తకప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇదే వేదికపై మొట్టమొదటి పుస్తకప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. గతంలో నిర్వహించిన పుస్తక మహోత్సవానికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్ళను ప్రజలు సందర్శించడంతో పాటు, దాదాపు 16 లక్షల రూపాయల విలువ గల పుస్తకాలు అమ్మకాలు జరిగాయని పేర్కొన్నారు. తరతరాల చరిత్ర కీర్తింపబడుతుందంటే అది పుస్తకం వల్ల మాత్రమేనని, అలాంటి జ్ఞానసంపదను గౌరవించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా పుస్తకాల ద్వారా చరిత్రను తెలుసుకొని ప్రత్యేక రాష్ట్రం కొరకు పోరాడి సాదించారన్నారు. చిన్నతనంలో చదివిన నవలలు, పుస్తకాల ఆధారంగా లభించిన స్ఫూర్తితో ఉద్యమంలో చురుకుగా పాల్గొని జ్ఞానాన్ని సంపాదించుకోవడం జరిగిందన్నారు. రానురాను కనుమరుగవుతున్న పుస్తకపఠనానికి ప్రాముఖ్యత పెరిగేలా బుక్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. కవులకు, కళాకారులకు పుట్టినిల్లు కరీంనగర్ అని, దేశానికి ప్రధానిగా పనిచేసిన సాహితివేత్త, రాజనీతిజ్ఞుడు పి.వి. నరసింహారావు తాను చదివిన పుస్తకాలతో భారతదేశ ఆర్థిక స్థితిని అభివృద్ధి పరిచారన్నారు. అంతేగాక జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి. నారాయణ రెడ్డి, పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారధి, నలిమెల భాస్కర్, అన్నవరం దేవేందర్ వంటి గొప్ప సాహితివేత్తలను, రచయితలను అందించిన జిల్లా కరీంనగర్ అన్నారు. గురువారం నుండి వారం రోజుల పాటు పుస్తక మహోత్సవ కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించుకోవడం జరుగుతుందని, వారంరోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమంలో మొదటి రోజు నుండి చివరి రోజు వరకు కవులు, సాహితీ వేత్తలు, మహిళలను సత్కరించనున్నట్లు కమలాకర్ తెలిపారు. కలెక్టర్ ఆర్వి. కర్ణన్ మాట్లాడుతూ పుస్తక పఠనం పాఠశాల స్థాయి నుండి అలవాటు చేసుకోవాలన్నారు. నిత్యం నిర్వహించే కార్యక్రమాల్లో పుస్తకపఠనాన్ని ఒకటిగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. పుస్తక ప్రదర్శన ద్వారా మహిళల హక్కులు, మహిళల సాధికారత గురించి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మహిళను గౌరవవించుకోవడంలో బాగంగా పుస్తకప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్న వేదికకు పాకాల యశోదారెడ్డి పేరును పెట్టడం జరుగిందని తెలిపారు. కళలకు వేదికైన కరీంనగర్ జిల్లా గొప్ప రచయితలు, కవులను అందించిందని, కార్యక్రమం మొదలుకొని చివరి వరకు కవులు, కళాకారులకు పద్మశ్రీ బాష్యం విజయసారది గారి పేరున లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. పుస్తకప్రదర్శన కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు ప్రదర్శనలో ఉంచిన పుస్తకాలను గురించి తెలుసుకోవడంతోపాటు ఒక పుస్తకాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. తెలంగాణ సాహితి అకాడమీ చైర్మన్ జూలురి గౌరిశంకర్ మాట్లాడుతూ కేవలం మెట్రోపాలిటన్ నగరాల్లో మాత్రమే కనిపించే పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలో కూడా నిర్వహించేలా చొరవ చూపించిన జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్‌కు ప్రత్యేక అభినందనలను తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా పనిచేసిన రోజుల్లో, జూన్ 2న పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారని గుర్తుచేశారు. ఒక్కప్పుడు దేశాన్ని గడగడలాడించిన ప్లేగువ్యాది గ్రస్తులను చూసి అందరు చూసి భయపడుతుంటే, ముందుండి వ్యాధిగ్రస్తులకు సేవలందించిన సావిత్రిబాయి స్ఫూర్తితో పురుషులతో సమానంగా మహిళలు చదువుకోవడంతో పాటు అన్ని రంగాలలో సమానంగా ఎదగాలని అన్నారు. సమాజంలో మంచి మనుషులు, మహనీయులుగా ఎదగడంలో ప్రదానంగా నిలిచేవి పుస్తకాలేనని, తెలంగాణ జ్ఞానవంతమైందిగా ఎదగాలంటే అందుకు పుస్తకాలే ప్రధానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బరాయుడు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యామ్ ప్రసాద్ లాల్, ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, నగర మేయర్ వై సునీల్ రావు సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు, కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డిఓలు ఆనంద్ కుమార్, హరిసింగ్, డిప్యూటి మెయర్ చల్లస్వరూపారాణి, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.



## ర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు స్మార్ట్ టీవీ, నోటు పుస్తకాల వితరణ




కొమరం భీమ్ ఆసిఫాబాద్, మార్చి 2 (మనం న్యూస్): ఆసిఫా బాద్ శాసన సభ్యులు ఆత్రం సక్కు 51వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల పెంపు కోసం స్మార్ట్ టివితో పాటు నోట్ బుక్కులు, పెన్నులను ఆసిఫాబాద్‌కు చెందిన యువ నాయకులు ఆవిడపు ప్రణయ్ కుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్, ఆసిఫాబాద్ మండల విద్యాధికారి రాథోడ్ మనుకుమార్, జిల్లా సెక్టోరల్ అధికారి సత్యానారాయణమూర్తి , సత్తయ్య, జంబోజు, గడ్డల ప్రణయ్, పాఠశాల ఉపాధ్యాయులు సోనాజీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అధనపు తరగతి గదిని ప్రారంభించిన సతీష్‌కుమార్



చిగురుమామిడి- మార్చి 02(మనం న్యూస్): మండలంలోని సీతారాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 11 లక్షల 80వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన అధనపు తరగతి గదిని ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో గురువారం హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో మన ఊరు -మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాల అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు గ్రామంలో నూతనంగా నిర్మించిన కరీంనగర్ డైరీ నూతన బిల్డింగ్‌ను డైరీ చైర్మన్ రాజేశ్వర్‌రావుతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్‌విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజిత కృష్ణామాచారి, గ్రామ సర్పంచ్ గోలి బాపురెడ్డి, మండల విద్యాధికారి భూపతిరెడ్డి, ఎంపిడిఓ నర్సయ్య, ఏఈ కృష్ణమూర్తి, వివిధ గ్రామాలసర్పంచ్‌లు. ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ వాహనాల ద్వారా మహిళ, బాలల హెల్ప్ లైన్ నెంబర్ ప్రచారం

**స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ కుమార్‌దీపక్**




పెద్దపల్లి, మార్చి 02(మనం ప్రతినిధి): జిల్లాలో చెత్త సేకరించే వాహనాల ద్వారా మహిళా, బాలల హెల్ప్‌లైన్ నెంబర్ విస్తృత ప్రచారం కల్పించేలా చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో చెత్త బండ్లను ఆదనపు కలెక్టర్ ప్రారంబించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో గార్బేజ్ వెమికల్‌లో మహిళా హెల్ప్‌లైన్ నెంబర్ 181, బాలల హెల్ప్‌లైన్ నెంబర్ 1098ప్రచారం కోసం రికార్డ్ చేసి ఆడియోని జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతిరోజు గార్బేజ్ వెహికల్‌లో ఈఆడియో తప్పని సరిగా ప్రజలకు వినిపించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, సిడిపిఓ అధికారి కవిత, సఖి కేంద్రం ఉద్యోగులు, ఐసిపిస్ ఉద్యోగులు, చైల్డ్‌లైన్ ఉద్యోగులు, పోషణ అభియాన్ స్టాఫ్ పాల్గొన్నారు.

## పిఎం ఇజిపి ద్వారా లబ్ధి పొందిన ట్రాన్స్ జెండర్‌ని సన్మానించిన బిజెపి నాయకులు



కరీంనగర్, మార్చి 2 (మనం న్యూస్): ప్రధానమంత్రి ఉపాధి పథకం ద్వారా లబ్ధి పొందిన కరీంనగర్‌లోని సుభాష్ నగర్ కు చెందిన ట్రాన్స్‌జెండర్‌ను గురువారం బిజెపి నాయకులు సన్మానించారు. ప్రధానమంత్రి ఉపాధి పథకం ద్వారా ఫొటో స్టూడియో ఏర్పాటు కోసం ఐదు లక్షల నిధులను మొట్టమొదటగా ట్రాన్స్ జెండర్ పొందడంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సూచన మేరకు కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, బిజెపి మీడియా సెల్ కన్వీనర్ కటకం లోకేష్ , కార్పొరేటర్ కొలగాని శీను ఇతర బిజెపి శ్రేణులు ట్రాన్స్ జెండర్ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కన్వీనర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ పిఎం ఇజిపి ఉపాధికి మార్గమని, నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించడమే ఈ పథకం ముఖ్య లక్ష్యమన్నారు. నిరుద్యోగుల కు ఉపాధి అవకాశాలు కల్పించి, వారు ఉన్న ప్రాంతంలోనే పారిశ్రామికవేత్తలుగా అవతరించి, మరి కొంతమందికి ఉపాధి కల్పించి, దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా పథకం రూపొందించడం జరిగిందన్నారు. యువతి యువకులు ఆత్మ నిర్భర లక్ష్యంగా ముందుకు సాగుతూ అందర్నీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలనే ఆకాంక్షతో ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు దాదాపు 1285 యూనిట్లకు , సుమారుగా 44 కోట్ల రూపాయలను అందించడం జరిగిందని వివరించారు. నేడు ఈ పథకంలో భాగంగా ఒక ట్రాన్స్ జెండర్ కు లోన్ మంజూరు కావడం గొప్ప విషయం అన్నారు. సబ్కా సాత్ ,సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ , సబ్కా ప్రయాస్ నినాదంతో మోడీ ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ జ్ఞానచందనీ ప్రఫుల్, బిజెపి జిల్లా నాయకులు తోట అనిల్ కుమార్, బోయిని శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటలను విమర్శిస్తే సహించేది లేదు

## ఉనికి కాపాడుకునేందుకే కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయాలు

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు



జమ్మికుంట, మార్చి 2 (మనం న్యూస్)ః హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను విమర్శిస్తే సహించేది లేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు హెచ్చరించారు. గురువారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు దేశవ్యాప్తంగా కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కూడా పూర్తిగా కనుమరుగైందన్నారు. ఉనికిని కాపాడుకోవడం కోసమే రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నాడని, ఈ పాదయాత్రకు బిఆర్ఎస్ పార్టీ వెనుక నుండి మద్దతిస్తుందని ఆరోపించారు. తెలంగాణలో రోజు రోజుకు భారతీయ జనతా పార్టీ ప్రజల మద్దతు కూడగడ్తు టిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదగడంతో బిజెపిని నేరుగా ఎదురుకోలేక కెసిఆర్ రేవంత్ రెడ్డికి సహకరిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలు ఒకటవవడం ఖాయమని, అది పాదయాత్రతో స్పష్టమైందని తెలిపారు. పాదయాత్రలో హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ పైన కాంగ్రెస్ పార్టీ అనేక అసత్యపు ఆరోపణలు చేసి ప్రజలలో చులకన అయిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఈటల రాజేందర్ పై మాట్లాడడానికే ప్రాధాన్యత ఇచ్చారని, దీనిని బట్టి కాంగ్రెస్ నైజం బయటపడిందని సంపత్ రావు వ్యాఖ్యానించారు. ఈటలపై విమర్శలు చేయడం అంటే ఆకాశం మీద ఉమ్మ వేసినట్టు అవుతోందని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలనని చురకలంటించారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలే 2021 ఉప ఎన్నికల సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ చేసిందని, కానీ ఎక్కడ కూడా వాటిని నిరూపించలేకపోయిందన్నారు. అసత్య ఆరోపణలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకున్నదని, కాంగ్రెస్ పార్టీ కూడా పూర్తిగా భూస్థాపితం కావడం ఖాయమన్నారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని, అలాంటి వ్యక్తి నాయకత్వంలో పనిచేయడానికి ఈటలపై విమర్శ చేసిన బల్మూరి వెంకట్, కవ్వంపల్లి సత్యనారాయణలు సిగ్గు పడాలన్నారు. రెండు ఎకరాలతో ఈటల రాజేందర్ కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని అడిగే కాంగ్రెస్ నాయకులు అతని చరిత్ర తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఈటల రాజేందర్ కుటుంబం గత 40 సంవత్సరాలుగా పౌల్ట్రీ రంగంలో పనిచేస్తూ అభివృద్ధి చెందారే తప్ప రేవంత్ రెడ్డి లాగా ఇన్ఫర్మేషన్ ఆక్టులు పెట్టి, బ్లాక్ మెయిల్ చేసి సంపాదించలేదన్నారు. గోడలకు పెయింటింగ్ వేసే రేవంత్ రెడ్డి వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని సంపత్ రావు డిమాండ్ చేశారు. పేదల భూములు గుంజుకుని ఈటల రాజేందర్ ఒంటిమామిడి లో హాస్పిటల్ కట్టారని కాంగ్రెస్ నాయకులు అసత్యపు ఆరోపనలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. కొంతమంది పార్ట్ నర్ లతో కలిసి హాస్పిటల్ నిర్మించి అందులో వేలాదిమంది హుజురాబాద్ ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ పేద ప్రజలకు సేవ చేస్తుంటే, ఓర్వలేని బిఆర్ఎస్, కాంగ్రెస్ వాళ్లు ఇలాంటి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డిది చార్జిషీట్ల రాజకీయం అని, ఈటల రాజేందర్ గారిది క్లీన్ చీట్ రాజకీయమని అన్నారు.ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణల పైన ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. లేనట్లయితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, వీణవంక మండల ఆధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగూరి సమ్మిరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి శ్రీనివాస్, మల్యాల సర్పంచ్ గురుకుంట్ల సాంబయ్య, లక్మాజిపల్లి సర్పంచ్ అంతం ఎల్లారెడ్డి,కంకణాల సురేందర్ రెడ్డి, ఈటుకాల స్వరూప,పల్లపు రవి,అరెళ్ళి శ్రీనివాస్, ఎండీ షఫీ,అప్పం మధు,మోతే స్వామి, మోడెం రాజు, నిరూప రాణి,బొంతల అమరేందర్,మట్ట పవన్ రెడ్డి, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి,చదువు సాయి రెడ్డి, టాకూర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఉద్యోగుల నిరసన



మెట్ పల్లి, మార్చి 2 (మనం న్యూస్)ః పిఆర్సితో పాటు సుదీర్ఘ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఉద్యోగులు గురువారం భోజన విరామంలో నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జగిత్యాల సర్కిల్ సెక్రటరీ దేవరాజు మాట్లాడుతూ పిఆర్సి మొదలుకొని సుదీర్ఘ పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల జెఎసి కో-కన్వీనర్ దురుశెట్టి మనోహర్, డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, మల్లాపూర్ ఏ డి ఈ శ్రీనివాస్, విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## : సర్పంచ్ ఎల్లారెడ్డి




ఇల్లందకుంట, మార్చి 2 (మనం న్యూస్)ః అంధత్వరహిత రాష్ట్రంగా తెలంగాణను రూపొందించేందుకు రాష్ట ప్రభుత్వం అమలుచేస్తోన్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మాజిపల్లి సర్పంచ్ అంతం ఎల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని, అవసరమున్న వారు కళ్లద్దాలను పొందాలని సూచించారు. ఈ సందర్భంగా 135 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమున్న 36 మందికి కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి తులసీదాస్, డాక్టర్ శ్రీదేవి, గ్రామ నాయకులు ఆరెల్లి శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ అనిత, హెల్త్ అసిస్టెంట్ దామోదర్, ఆప్తాల్మజిస్ట్ రష్మిత, డిఇవో రామనాథం, గ్రామ కార్యదర్శి తారక రామారావు, వార్డ్ మెంబర్లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



చిగురుమామిడి-మార్చి 02(మనం న్యూస్): మండలంలోని సీఎం దత్తత గామమైన చిన్న ముల్కనూర్‌లో 50 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ,కరీంనగర్ సీపి ఎల్ సుబ్బారాయుడు లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని సీఎం దత్తత గ్రామమైన చిన్న ముల్కనూర్‌లో గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. సహకరించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి,జడ్పీటిసిగీకురు రవీందర్,సింగిల్‌విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ బేతి రాజురెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రామోజి రజిత, స్థానిక సర్పంచ్ ముప్పిడి వెంకటనరసింహారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ఏసిపి కరుణాకర్‌రావు, సిఐ రమేష్, ఎస్సై దాస సుధాకర్,గ్రామప్రజలు,బిఆర్ఎస్ నాయకులు , పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వంట గ్యాస్ ధరల పెంపును

## నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



శంకరపట్నం, మార్చి 2 (మనం న్యూస్)ః కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తూ శంకరపట్నం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ రహదారిపై గ్యాస్ సిలిండర్లతో రాస్తారోకో నిర్వహించి, ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేద, సామాన్య ప్రజలపై గ్యాస్ ధరలు పెంచుతూ భారం వేస్తుందన్నారు. ప్రతి ఎన్నికల అనంతరం గ్యాస్ ధరలు పెంచడం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. మోడీ పాలనలో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పేద ప్రజల సంక్షేమాన్ని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వెంటనే గ్యాస్ ధరలు తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పులికోట రమేష్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కీసర సంపత్, బుద్ధార్థి సంపత్, మొలుగురు శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ అజుముద్దీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెట్ల నరికివేత పట్ల ఆందోళన



తిమ్మాపూర్, ఫిబ్రవరి 2 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో చెట్ల నరికివేతను నిరసిస్తూ బిజెపి, బిఎస్పీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. గురువారం ఎల్ఎండీ కాలనీలోని మహాత్మానగర్ లో చెట్లు నరికివేస్తున్న ప్రాంతానికి బిజెపి నాయకులు జగదీశ్వరాచారీ, బిఎస్పీ రాష్ట నాయకుడు నిషాని రామచంద్రంలు కార్యకర్తలతో కలిసి ఆందోళన నిర్వహించారు. చెట్ల నరికివేతకు పూనుకున్న వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా చెట్లు నరుకుతున్న వారిపై క్రిమినల్ కేసుల నమోదుతో పాటు చెట్ల నరికివేతకు ఉపయోగించిన మిషనరీ, తరలించిన ట్రాక్టర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# మోడీ నియంత పాలనకు చరమగీతం పాడాలి

## ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, మార్చి 2 (మనం న్యూస్): గ్యాస్ పై అధిక ధరలు పెంచుతూ సామాన్యులపై భారం మోపుతున్న భారత ప్రధాని నరేంద్రమోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా గురువారం మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ధర్నా, రాస్తా రోకో కార్యక్రమాలు నిర్వహించారు. మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ధర్నా, రాస్తా రోకో కార్యక్రమంలో పాల్గొని, రోడ్డు పక్కన కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి, ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ పేదోళ్ల కడుపులు కొడుతూ ఉన్నోళ్ల కడుపులు నింపుతున్న మోడీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపిని బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి. రామకృష్ణారావు, ఎంపిపిలు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**ః అలుగునూర్ లో రాస్తారోకో, దిష్టిబొమ్మ దగ్ధంః**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల పెంచినందుకు నిరసనగా గురువారం తిమ్మాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అలుగునూర్ చౌరస్తాలో రాస్తారోకో చేసి, ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, కార్పొరేటర్ సల్ల శారదరవీందర్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలుక అనితఆంజనేయులు, నాయకులు జాప శ్రీనివాసరెడ్డి, చల్ల మహేందర్, జాప రవీందర్ రెడ్డి, కంది రామచంద్రా రెడ్డి, దాసం కమలాకర్, వంతడుపుల సంపత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### వీధి కుక్కల నుంచి రక్షించుకోవడంపై

## అవగాహన సదస్సు





మెట్ పల్లి, మార్చి 2 (మనం న్యూస్): మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని 17వ వార్డులో మెప్మా ఆర్పీలు, మహిళలకు వీధి కుక్కల నుండి రక్షించుకోవడం అనే అంశంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొలుసులతో కట్టి ఉన్న, ఫినిషింగ్ లోపల ఉన్న కుక్కకు దగ్గరగా నడవద్దని తెలిపారు. ఏదైనా కుక్క అరుస్తూ దగ్గరకు వస్తే కదలకుండా ఉండాలని, పరిగెత్తితే కుక్కలు వెంటపడతాయన్నారు. కుక్క పిల్లల దగ్గరకు వెళ్తే దాని పిల్లల రక్షణ కోసం తల్లి కుక్క కరిచే ప్రమాదముందన్నారు. కుక్క కళ్ళలోకి సూటిగా చూడవద్దని, అలా చేస్తే దానిని రెచ్చగొట్టినట్లే అవుతుందన్నారు. కుక్క కాటు వేసిన సమయంలో అది కరిచిన ప్రాంతంలో మంచి నీటితో పది నిమిషాలు కడిగి అనంతరం డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎనగందుల శ్రీనివాస్ గౌడ్, ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, నిజాం, సీవో గంగారాణి, జ్యోతి, మహిళా సంఘ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### పెరిగిన వంట గ్యాసు ధరలను నిరసిస్తూ..

## సిపిఐ ఆధ్వర్యంలో నిరసన





కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 2 (మనం న్యూస్): వంట గ్యాసు ధరలను మరోసారి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం సిపిఐ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్లు, కట్టెల మోపులను నెత్తిన పెట్టుకుని నిరసన ర్యాలీ చేపట్టారు. సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, బత్తుల బాబు, నగర సహాయ కార్యదర్శులు పైడిపెల్లి రాజు, బీర్ల పద్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిన్నెర మల్లవ్వ, బ్రామండ్ల పెల్లి యుగేందర్, మచ్చ రమేష్, నాయకులు నలువాల సదానందం, బోనగిరి మహేందర్, కొట్టె అంజలి, సత్యనారాయణచారి, కేషబోయిన రాము, స్వప్న, చెంచల మురళి, కసిబోజుల సంతోష్ చారి, తంగేళ్ల సంపత్, ఏదుమేకల మల్లేశం, చొక్కల్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## వధువుకు పెళ్లి కానుక అందజేసిన సర్పంచ్

### ఉధారత చాటుకుంటున్న జ్యోతి సురేందర్‌రెడ్డి

వీణవంక,మార్చి01(మనం న్యూస్): మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన కల్యాణపు వజ్రమ్మ శంకర్ ల దంపతుల కుమార్తె శిరీష వివాహం బుధవారం పి.ఎస్.కె గార్డెన్‌లో జరిగింది. గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి వధువుకు పెళ్లి కానుకగా 5016 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పురంశెట్టి కమలాకర్, కాంతాల గోవిందరెడ్డి,రాజిరెడ్డితో పాటు దేశాయిపల్లి ,ఎలాబాద్, కిష్టంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ప్రజలకు వరం లాంటిది

### కార్పొరేటర్ కచ్చు రవి



కరీంనగర్, మార్చి 2 (మనం న్యూస్): దేశంలోని పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తుందని, ఈ పథకంలో చేరిన వారికి ఐదు లక్షల వరకు ఉచితంగా చికిత్స చేయించుకునే గొప్ప అవకాశమున్న ఈ పథకం ప్రజలకు వరం లాంటిదని 38వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ కచ్చు రవి అన్నారు. గురువారం కరీంనగర్ లోని స్థానిక 38వ డివిజన్‌లో రవి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ పథక కెవైసి నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులేనని, ప్రజలందరూ ఆయుష్మాన్ భారత్‌లో చేరితే ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య చికిత్స సేవలు పొందే అవకాశం ఉందన్నారు. దేశంలోని అల్ప సంఖ్యాక వర్గాలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడంలో భాగంగా ఉచిత చికిత్స అందించేందుకు మోడీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజనను అమలు చేస్తుందని తెలిపారు. దేశంలోని కోట్లాదిమంది ఇప్పటికే ఈ పథకంలో చేరి లబ్ది పొందారని వివరించారు. ఈ పథకాన్ని 2018 లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం ఇన్నాళ్లు ఇట్టి పథకాన్ని రాష్ట్రంలో అమలు కాకుండా చేసిందని, ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పరిస్థితి దారుణంగా మారడంతో కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తుందన్నారు.2018 అందుబాటులోకి వచ్చిన ఈ పథకంలో కోట్లాదిమంది చేరి లబ్ది పొందుతున్నారని తెలిపారు. నేడు ఆయుష్మాన్ భారత్ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య రక్షణ పథకం గా అవతరించిందని ఆయన చెప్పారు.

## నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయం

### జ్యోతిష్మతి కళాశాల చైర్మన్ సాగర్ రావు





తిమ్మాపూర్, మార్చి 2 (మనం న్యూస్): నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా తమ విద్యాసంస్థ ముందుకు సాగుతోందని జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ~మ కళాశాలకు అటానమస్ హోదా దక్కడం గర్వంగా ఉందని, కరీంనగర్ జిల్లాలో తమ కళాశాల నాణ్యమైన విద్యను అందిస్తుందని సీట్ల కోసం వెంపర్లాడకుండా కేవలం నాణ్యమైన విద్య మీద దృష్టి సారిస్తూ విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీ తట్టుకునేలా తయారు చేస్తున్నామన్నారు. 25 సంవత్సరాల జ్యోతిష్మతి మహా ప్రస్థానంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎదుర్కొని విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సమగ్రంగా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. న్యాక్ ఏ గ్రేడ్, ఎన్.బీ.ఏ, 6 జేఎన్టీయూ గోల్ మెడల్స్, 2 ఫౌండేషన్ గోల్ మెడల్స్, రిసర్చ్ సెంటర్ సాధించడం, ప్రపంచంలోని దిగ్గజ బహుళ జాతి కంపెనీల్లో విద్యార్థులు ఉద్యోగాలు పొందడం ఇందుకు తార్కాణమని తెలిపారు. విద్యను అందించేవారు ధన సముపార్జనే ధ్యేయంగా ఉండరాదని ఆయన తెలుపుతూ ట్రిపుల్ ఈ, ఈసీఈ, సివిల్, మెకానికల్ లకు చెందిన ఒక్కో విద్యార్థికి 25 వేల రూపాయల చెక్కులను ఉపకార వేతనంగా అందించారు. కళాశాల సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి మాట్లాడుతూ ప్లేస్‌మెంట్‌లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్యాకేజీ తో ఉద్యోగాలు పొందారని, మేజర్ డిగ్రీతో పాటు మైనర్ డిగ్రీ చేసుకునే వెసులుబాటు విద్యార్థులకు ఉందని, కళాశాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ లో ఐఐటి, ఎన్ఐటిలలో పని చేస్తు న్న ప్రొఫెసర్ల చేత నిర్ణయాలు తీసుకోబడతాయని తద్వారా విద్యార్థులకు గణనీయమైన మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎస్ .రావు, డీన్ డాక్టర్ పికె.వైశాలి, హెచ్‌వోడీలు, సీనియర్ ఆధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి



**గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేసింది..**

**త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లు నింపుతాం..**

**గండిపల్లి ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభంచేస్తాం..భూసేకరణ పూర్తైంది..**

**ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**

చిగురుమామిడి-మార్చి 02(మనం న్యూస్): టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆనాడు ఆంధ్రా పెట్టుబడిదారుల అరాచకాలకు ,రాజకీయ అన్యాయాలకు కొమ్ముకాసిన నువ్వు బిఆర్ఎస్ పార్టీ సాధించిన ప్రగతి గురించిఅవహేళనగా మాట్లాడడం సిగ్గు చేటని హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభసభ్యులు వొడితల సతీష్‌కుమార్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉన్న పొన్నం ప్రభాకర్, ప్రవీణ్‌రెడ్డి లు మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టుల పనులు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసీఆర్‌గౌరవెల్లి ప్రాజెక్టు 1.2 టిఎంసీ నీళ్లు సరిపోవని8.2 టిఎంసిలతో 1లక్ష 7వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం చెల్లించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఎస్టీకార్పొరేషన్‌ద్వారా ప్రత్యేక ప్యాకేజి కూడా ఇప్పించడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేవలంకాలువలు మాత్రమే తవ్వారని, తవ్విన కాలువలకుకూడా సాగునీరు సక్రమంగా విడుదల చేసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు మాట్లాడడంసిగ్గుచేటు అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో ప్రభుత్వ భూములు లేవని అవి సర్ఫేకాస్ భూములని, వాళ్లకు పట్టాలు లేవని, అయినా ముఖ్యమంత్రి కెసీఆర్‌దృష్టికి తీసుకెళ్లి పరిహారం ఇప్పించడం జరిగిందని అన్నారు.చిగురుమామిడి మండలంలో కాలువలు మాత్రమే తవ్వారని, ఆ కాలువలు కూడా సరిగ్గాతవ్వలేదని ఎద్దేవా చేశారు. 126మీటర్ల ఎత్తులో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టులోకి పంప్‌హౌస్‌ద్వారా ట్రయల్ రన్ సక్సెస్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలంరెండులక్షల పదివేలు మాత్రమే పరిహారం అందజేశారని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆరులక్షల 90వేల రూపాయలు ఎకరానికి పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి బదులు 8లక్షల రూపాయల ప్యాకేజి ప్రత్యేకంగా ఇవ్వడంజరిగిందన్నారు. ప్రభుత్వం తరుపున ఎలాంటి నష్టం జరుగకుండా చూసుకున్నామని,సిడిపి నిధుల ద్వారాఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఏర్పాటు చేసుకున్న భూ నిర్వాసితులకు మౌలిక వసతుల కోసం నీళ్లు ,విధ్యుత్ సౌకర్యం కోసంనిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి,సింగిల్‌విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీనాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధర పెంపుపై బిఆర్ఎస్ నిరసన బూటకం

మొదటి పేజీ తరువాయి..

పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాచరిక పోకడలు, చేతి వృత్తి దారులు, పేద పక్షాల తరుపున పోరాడిన మహనీయులు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. బహుజనులు రాజులు కావాలనే ఉద్దేశ్యంతోనే దొరల పాలన అంతం కావడానికి పోరాటం సాగించారన్నారు. ప్రస్తుతం తెలంగాణ ముసుగులో పలువురు దొరలు ఈ ప్రాంతంలోని వనరులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో మైనింగ్ మాఫియాను కొనసాగిస్తూ అక్రమ సంపాదనకు అలవాటుపడ్డారన్నారు. సర్వాయి పాపన్న నడయాడిన నేలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ ప్రాంతంతో పాటు కిలాస్‌పూర్ కోటను అన్ని విధాలా అభివృద్ధి పరిచి గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడి హామీనిచ్చారు. ధరల పెంపులో బిఆర్ఎస్ భాగస్వామ్యం కూడా ఉందని, టాక్సల రూపంలో అటు మోడీ, ఇటు కెసిఆర్ నిలువునా దోచుకుంటున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలనిచ్చిన కెసిఆర్ వాటిని పట్టించుకోవడం లేదన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని పనులు నిర్వహింపజేస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రాజెక్టుల పనులను పక్కనబెట్టిన కెసిఆర్ వందల ఎకరాల్లో ఫామ్ హౌజ్‌ను మాత్రం నిర్మించుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రి జూనియర్ కళాశాల వార్షికోత్సవం

**విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలి**

**గాయత్రి విద్యాసంస్థల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్**



పెద్దపల్లి, మార్చి 02(మనం ప్రతినిధి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలో గాయత్రి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు స్థానిక సిరిపంక్షన్‌హాల్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణను అలవరచుకొని, ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలవాలని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని కోరారు. పేద విద్యార్థుల పై చదువులకు అండగ ఉంటామని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో పలువురిని ఆలరించాయి. ఈకార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజినీ-శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.సురేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, ఆద్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా కాంగ్రెస్‌పార్టీ ధర్నా

**దిష్టిబొమ్మ దగ్ధం...ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**



పెద్దపల్లి, మార్చి 02(మనం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం మరోమారు గ్యాస్ ధర రూ.50పెంచి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని, టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మాజీ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ కార్యదర్శి ఈర్ల కొమురయ్యలతో కలిసి జిల్లా కేంద్రంలోని కమాన్ కూడలిలో రాజీవ్ రహదారిపై గురువారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కాళీ సిలిండర్లతో ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలనీ జీతాలతో కుటుంబాన్ని నెట్టుకు వస్తుంటే, ఇటు వంటగ్యాస్ ధరలు మరింత భారంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసరం అయిన వంట గ్యాస్‌పై మళ్లీ రూ.50పెంచి సామాన్యుల నడ్డి విరిచే కార్యక్రమాన్ని బీజేపీ ప్రభుత్వం చేపట్టిందని, ఇది సరైన చర్యకాదన్నారు. ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పడిన నాడు రూ.410ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1175కి తీసుకొచ్చారని, సబ్సిడికూడా ఎత్తివేయడం జరిగిందన్నారు. మార్చి 8న మహిళా దినోత్సవం ఉందని వారందరికి బహుమతిగా మోడీ ప్రభుత్వం వారి నడ్డి విరిచే కార్యక్రమం చేపట్టారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం ప్రజలకు నిత్యవసర వస్తువుల ధరలు,కరెంట్ బిల్లులు, ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచారు. గడియకోసారి పెరుగుతున్న గ్యాస్ ధరతో దేశ ప్రజలకు గుండెదడ వస్తోందని, ప్రపంచంలోనే అత్యధిక రేటుకు వంట గ్యాస్ అమ్ముతున్న ప్రభుత్వంగా ప్రపంచ రికార్డు సృష్టించిందని విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేనిచో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో భుషణవేణ సురేష్‌గౌడ్, కడార్ల శ్రీనివాస్, తూముల సుభాష్, కట్కూరి సుధాకర్ రెడ్డి, నూగిల్ల మల్లయ్య,భూతగడ్డ స్వప్న-సంపత్, తాడూరి పుష్పలత-శ్రీమాన్, సయ్యద్ మస్రత్, దొడ్డుపల్లి జగదీష్,ఎండి సర్వర్,బొంకూరి అవినాష్, బండారి సునిల్‌గౌడ్, అరె సంతోష్, ఆర్నగొండ రాజ్‌కుమార్,బండ శ్రీనివాస్,గన్నామనేని తిరుపతిరావు, కోయపూజారీ రవి, వేముల రాజు, గంగుల వెంకటేష్, కుమారస్వామి, కాజా, కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగోస బిజెపి భరోసా



వీణవంక, మార్చి 01(మనం న్యూస్): మండలంలోని చల్లూరు గ్రామంలో బిజెపి శక్తి కేంద్రం కార్నర్ సమావేశంలో భాగంగా బుధవారం ముగింపు కార్యక్రమం మాజీ ఎమ్మెల్యేమార్తినేని ధర్మారావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ,మండల అధ్యక్షుడు రామిడిఆదిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమపథకాల గూర్చి ప్రజలకు సవివరంగా వివరించారు. తెలంగాణలో కేసీఆర్ పాలన పూర్తిగా అవినీతిమయమైందని, రాబోయే శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో బిజేపికి ఓటు వేసి గెలిపించాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లాకార్యదర్శి నరసింహరాజు అసెంబ్లీ కన్వీనర్ మాడగౌతమ్‌రెడ్డి ,గొడుగు వినోద్, శ్రీనివాస్‌రెడ్డి, సదానందం గౌడ్, మారం తిరుపతిరెడ్డి, లకొట వెంకన్న, మోర్తాల రఘువరన్, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, బూత్ అధ్యక్షులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలి

వీణవంక, మార్చి01(మనం న్యూస్): శ్రీ చైతన్య కార్పొరేట్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండలంలోని కిష్టంపేట గ్రామ బిజెపి నాయకులు డా॥ దాసరి సత్యనారాయణ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని గండిపేట్ వద్ద ఉన్న నార్స్సింగ్ శ్రీ చైతన్య కళాశాలలో చదువుతున్న విద్యార్థులను స్టడి అవర్ పేరుతో విపరీతంగా చితకబాదుతున్నారని ఈ వేధింపులు తట్టుకోలేక సాత్విక్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. గత నెలలో కూడా రక్తం వచ్చేలా ఓ విద్యార్థిని కళాశాల సిబ్బంది కొట్టారని గుర్తు చేశారు.అనేక సంవత్సరాలుగా ఈ కళాశాలపై ఉన్నత విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేపట్టడంలేదని, గతంలో కూడా పలు ఘటనలు జరిగాయని అన్నారు. విద్యార్థులు చేస్తున్న ఫిర్యాదును మానవహక్కుల కమీషన్ వారు సుమోటోగా స్వీకరించి కళాశాల యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని డిమండ్ చేశారు.


## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకస్థాపన



ఎలిగేడు,మార్చి 02 మనం న్యూస్ : ఎలిగేడు మండలంలోని రాములపల్లి గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ అండ్ ఎస్డిఎఫ్ నిధుల ద్వారా 20 లక్షల రూపాయలతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు,జెడ్పీ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సయ్య,సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాడకొండల్‌రెడ్డి, సర్పంచులు చిలుముల సౌమ్య,లక్ష్మణ్,విజయేందర్‌రెడ్డి,ఐలయ్య, కావేరి భూమేష్, వేణుమాదవ్‌రావు,కొండయ్య,రాజా,స్వప్న కుమార్, ఎంపీటీసీలు ప్రేమలత కమలాకర్‌రెడ్డి, తూడి లక్ష్మీ మురళి, విజయ్‌కుమార్, ఇరుగురాల సావిత్రమ్మ (తిరుపతి),ఉపసర్పంచ్ డి.కోమలత, అనిల్, వార్డు సభ్యులు విద్యలత విజయ్,స్వాతి శంకర్,గొలే సతీష్, స్వాతి,పున్నం దేవేందర్ రెడ్డి,పార్టీ నాయకులు కొమురయ్య, లక్ష్మణ్,సిద్ధి తిరుపతి,కనుకయ్య, సంజీవ్‌రెడ్డి, రంజిత్, నర్సింగం, కోమాల్‌రెడ్డి,సందీప్‌రెడ్డి,జంగయ్య, గ్రామపాలకవర్గం పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మృతి

### రూ.5 లక్షల చెక్కు అందజేత



రామగిరి,మార్చి 02 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన సందేవేన కోమలత కు రూ.5 లక్షల చెక్కును గురువారం పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అందించారు. కొమలత భర్త సందేవేన శంకర్ తన గృహంలో విద్యుత్ ఘాతంతో గత సంవత్సరం మృతి చెందారు. ఈ క్రమంలో ప్రభుత్వం నుండి విద్యుత్ ఘాతంతో మృతిచెందిన వారికి వచ్చే రూ.5 లక్షలను ఎన్పీడీసీఎల్ విద్యుత్ సంస్థ నుండి నష్టపరిహారం కింద ఈ చెక్కు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుతో పాటు మంథని ఎంపీపీ కొండా శంకర్,జడ్పిటిసి తగరం శంకర్‌లాల్,మాజీ మార్కెట్ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,ఎండి ఇబ్రహీం,ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి ,టిఆర్ఎస్ అధ్యక్షులు భాద్రపు ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి సందేవేన కుమార్,చందుపట్ల ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవం సందర్భంగా

### మహిళలకు ఆటలు,ముగ్గులు పోటీలు

రామగిరి,మార్చి 02 మనం న్యూస్ : ఆర్జీ-3,ఏపిఏ ఏరియాలోని సెంటినరీ కాలనీ మహిళలకు మార్చి మూడవ తేదీన రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సీఈ ఆర్ క్లబ్ నందు సాయంత్రం నాలుగు గంటలకు ఆటల పోటీలను నిర్వహించడం జరుగునని ,అదేవిధంగా సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు మార్చి 4న మధ్యాహ్నం 3 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని,ఇందులోని విజేతలకు మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులను అందజేయడం జరుగుతుందని,ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో విజయవంత చేయవలసిందిగా అధికారి ప్రతినిధి విలాస్ శ్రీనివాస్, పొద్దర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా

# తగినంతగా బొగ్గు ఉత్పత్తి

### ఏరియాల జి.ఎంలకు సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్.శ్రీదర్ దిశా నిర్దేశం




రామగిరి,మార్చి 02 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని,దీన్ని దృష్టి ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు బొగ్గు ఉత్పత్తి,రవాణా జరపాలని సంస్థ, ఎండిఎన్ శ్రీధర్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో ఆయన గురువారం సంస్థ డైరెక్టర్లు,అడ్వైజర్లు,అన్ని ఏరియాల జిఎంలతో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ సింగరేణితో ఇంధన ఒప్పందం గల అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలు వేసవి ప్రవేశించిన నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తిని పెంచుతున్నాయని,దీనికి అనుగుణంగా బొగ్గుకు డిమాండ్ రోజురోజుకు పెరుగుతోందని,కనుక సంగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల వారు నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు రోజువారీగా సాధించాలని ఆదేశించారు. ఇకపై రోజుకు కనీసం 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని తప్పనిసరిగా సాధించాలని,అదే పరిమాణంలో బొగ్గు రవాణా చేయాలని ఆదేశించారు. ఉత్పత్తి పెరగాలంటే ఓవర్ బర్డెన్ తొలగింపు కూడా లక్ష్యాలు మేర సాధించాల్సి ఉంటుందని,ఇకపై రోజుకు కనీసం 17 లక్షల మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని సూచించారు. మార్చి నెల నుంచి వరుసగా నాలుగు నెలల పాటు ఇదే ఒరవబి కొనసాగించాలని,తద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 750 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు గట్టి పునాది ఏర్పడుతుందన్నారు. వివిధ ఏరియాల్లో పెండింగ్లో ఉన్న భూసేకరణ,పునరావాస పనులు మరింత వేగవంతం చేయాలని,ఏరియాల యాజమాన్యాల వారు సంబంధింత జిల్లా కలెక్టర్లతో,అటవీశాఖ వారితో సంప్రదిస్తూ పనులు పూర్తి చేయాలన్నారు.ఏరియాల వారీగా ఉత్పత్తి లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎన్.బలరామ్)ఫైనాన్స్ అండ్ పర్సనల్),డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణరావు, ఎన్ వికె శ్రీనివాస్(ఆపరేషన్స్),జి.వెంకటేశ్వర్‌రెడ్డి(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్),అడ్వైజర్లు డిఎన్ ప్రసాద్,(మైనింగ్),సురేంద్ర,పాండే (ఫారెస్ట్రీ),ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.ఆల్విన్,జీఎం(కో ఆర్డినేషన్),ఎం.సురేష్,జిఎం (సీపీపీ) సిహెచ్ నరసింహారావు,జిఎం (మార్కెటింగ్) కె.సూర్యనారాయణ,అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు,కొత్తగూడెం కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల జిఎంలు పాల్గొన్నారు. ఆర్జీ-3 ఏపీఏ ఏరియా నుండి జీఎం ఆర్జీ-3 టి.వెంకటేశ్వరరావు, జీఎం ఏపీఏ కే.వెంకటేశ్వర్లులతో పాటు ఏరియా ఇంజినీర్ పి.ఎలీషా,ప్రాజెక్ట్ అధికారులు ఎం.నరేందర్,కే నాగేశ్వర్‌రావు, డిజిఎంఐఈ డి కే.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం




చిగురుమామిడి- మార్చి 02(మనం న్యూస్): మండలకేంద్రంలోని మండలప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన గురువారం మండలపరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ హాజరయ్యారు.సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఎమ్మెల్యే దృష్టికి మండలంలోనిసర్పంచ్ లు వారి కష్టాలతో పాటు పెండింగ్ బిల్లులపై మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వారి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.త్వరలోనే మంత్రి కమలాకర్ అందించే నిధులతో మండలంలో అభివృద్ధి పనులు జరుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ గీకురు రవీందర్, సింగిల్‌విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,తహసీల్దార్ సయ్యద్‌మోబిన్ అహ్మద్, ఎంపిడిఓ నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ రామోజు రజిత కృష్ణామాచారి, మండలంలోని సర్పంచ్‌లు,ఎంపిటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన అధికారికి సన్మానం




రామగిరి,మార్చి 02 మనం న్యూస్ : రామగుండం-3,ఏపీఏ ఏరియాలోని సివిల్ విభాగము నందు జూనియర్ ఇంజనీర్(జేఈ)గా విధులు నిర్వహిస్తున్న పి.రవీందర్ 28-02-23 న పదవి విరమణ పొందారు. వారిని అధికారుల సంఘం ఆర్జీ-3,ఏపీఏ ఆధ్వర్యంలో సిఎన్‌సిఓఎ క్లబ్ నందు జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-3 జిఎం టి.వెంకటేశ్వరరావు,ఏపిఏ జీఎం కె.వెంకటేశ్వర్లులతో పాటు ఇతర అధికారుల పుష్పగుచ్చాన్ని అందజేసి,శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ పలు పదవుల్లో సుమారు 34 సంవత్సరాలు సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి, క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందిన రవీందర్ చేసిన పనులను గుర్తు చేస్తూ కొనియాడారు. అదేవిధంగా అతను చేసిన పనులను పలువురు అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.నరేందర్,ఏరియా ఇంజినీర్ పి.ఎలీషా,ఎస్‌వో టూ జిఎం జి.రఘుపతి,ఎస్ఈ సివిల్ పద్మరాజు,అధికారుల సంఘం సభ్యులు టి.నాగేశ్వరరావు,జి.శ్రీనివాస్,టి.వెంకటేశ్వర్లులతో పాటు వివిధ విభాగాల అధిపతులు ,అధికారులు,ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్,మార్చి 02 మనం న్యూస్ : మండలంలోని నరసయ్యపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్,నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి కులానికి కుల భవనం నిర్మాణం చేపడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తున్నమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపటివ్ట గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడడమే ధ్యేమని పేర్కొన్నారు. సిడిపి నిధులు ఐదు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు,సర్పంచి సుంక లావణ్య, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జూపల్లి సందీప్‌రావు,వార్డు సభ్యులు,ప్రజలు,పలువురు పాల్గొన్నారు.

